


అష్టగ్రహ కూటమి నాడు వస్తుందనుకున్న ప్రళయం ఈ నాడు వస్తోందా అనిపిస్తోంది...

ఎడ తెగని కుంభవృష్టి కురిపిస్తోంది ఆకాశం కళ్ళు మిరుమిట్లు గొల్పే మెరుపొకటి మెరిసింది, ఫెళ ఫెళా ర్భాటాలతో.

ఎక్కడో దూరంగా పిడుగు పడింది.

పున్నయ్య పంతులికి వళ్ళు జలదరించింది.

టప టపమనే చినుకుల శబ్దం స్పష్టంగా వినిపిస్తోంది.

ఏమిటో ఈ వాన...ఏరూ ఊరూ ఏకం చేస్తూ కురిసే జోరు...మన్నూ మిన్నూ కలిపి కురిసే హోరు ..

మళ్ళీ ఓ మెరుపు...విడువదా ఈ ముసురు?

మానవ జీవితంలోని సౌఖ్యంలా మెరుపు క్షణికమై మాయమవుతుంది.

కానీ, బాధల్లాగ పట్టిన ముసురు మాత్రం విడువక పీడిస్తోంది.—విడివడని సమస్యలా విడిచి పెడబని వ్యసనంలా.

పున్నయ్య పంతులు మరోసారి ఆకాశంలోకి చూశాడు.

మూగే మబ్బులు, ఏనుగుల్లా పోగవుతున్నాయి. ఢీకొంటు పడుతూ నీళ్ళని విరజిమ్ముతున్నాయి.

అక్కడ గుళ్లో మునసబుగారు కాచుక్కూచుంటారేమో ..ఇంత వానలోనూ ఆయన వచ్చి ఉంటాడా అన్న అనుమానం కలుగకపోలేదు పున్నయ్య పంతులికి.

...కానీ వెంటనే గుర్తుకొచ్చింది, అసలు విషయం. గూడుపుఠాణీలో కూరుకపోయి బ్రతికి బయటపడ్డవాడు దేమునికి మొక్కుబడి తీర్చుకోవడానికి ఆ ఏడేడు సముద్రాలనయినా యీదుకురాక పోతాడా అని. అందులోనూ తక్కబడింది రాచకార్యం. జరుగబోయేది దైవకార్యం.

ఒక్కోసారి పున్నయ్య పంతులికి అర్థంకాదు దేముడు, రోజూ ఆయన సహస్ర నామాలనివల్లిస్తూ వున్నాకూడా...ఆ నామాల్లో దైవత్వం లేకపోలేదు విగ్రహంలోకి తొంగి చూస్తాడు. ఏ శిల్పి చేతి నైపుణ్యమోగాని, ఆ విగ్రహం వర్చస్సులో దైవత్వం ఉట్టిపడుతూ ఉంటుంది.

మరి ఆ దైవం పాప పంకిలంలో పుట్టి లేచే మునసబులాంటి పుణ్యాత్ముల పద్మాంజలులను ఎందుకు స్వీకరించి వారికి కాలాన్ని సానుకూలపరుస్తూ ఉంటాడో అర్థంకాదు అతనికి.

లాటరీలలో, గుర్రప్పందాలలో, చదువక రాసే పరీక్షల్లో, కామానికి కళ్ళు గలిపే తుచ్ఛ ప్రణయాల్లో తన దాసులకి ఎందుకని నమ్మకాన్నిచ్చి, చేయూతనిచ్చి, విజయాన్ని సమకూర్చి మొక్కుబళ్ళని కానుకలనీ తీర్చుకుంటాడో దేముడు అర్థంకాలేదు పున్నయ్య పంతులికి.

మరి అలాంటి వాణ్ణి తను ...

పెద్దగా ఉరిమాడు పర్జన్యుడు ...

అదిరి పడ్డాడు పున్నయ్య పంతులు.

బహుశః అవి కేవలం కాకతాళీయాలేమోనని సంచి లెంపలేసు కున్నాడతను.

మళ్ళీ పెద్దగా మెరిసి విరిగింది ఆకాశం...

వాన తగ్గుముఖం పట్టడం బోయి ఎక్కువయే సూచనలను చూపసాగింది.

ఇక లాభం లేదని పంచె ఎగగట్టి, గర్భగుడి తాళాన్ని బొడ్డున దోపుకుని, తాటాకు గూడుతో, ఇల్లువదలి, మడమల లోతు నీళ్ళలో కాళ్ళీడ్చుకుంటూ ముందుకు సాగాడు పంతులు.

ఎదురుగుండా మరో తాటాకు గూడు రావడం గమనించి పరీక్షగా చూశాడు.

ఎవరో పంచముడు.

ఆ వచ్చేవాడు అల్లంత దూరంలోనే తటపటాయిస్తూ వెనక్కు తగ్గి, నక్కుతూ, పక్క సందులోంచి తప్పుకున్నాడు.

తను ఎన్నడూ ఎవరినీ కేకేసి పక్కకి తప్పుకోమనలేదు. అయినా వీళ్ళు వద్దన్నా వినరేమో పేరుకు పోయిన జాతి లక్షణాలు కరగడానికి ఇలా ఎన్ని దశాబ్దాలు వానలు కురవాలో!

మరి కురిసే వానకి లేదా ఈ భేదాలు? వాడు నడుస్తున్న మడుగులాంటి ఈ నీళ్ళల్లోనే కదా తనూ నడవటం...మరి ఆ అంటరాని తనం తన విప్పుడు అంటదా?...విడివిడిగా గాలికి, నీటికి, నిప్పుకి, నేలకిలేని యీ తారతమ్యాలు వాటి అపరరూపమైన ఈ మానవాళి మధ్యలో ఎందుకిలా కరడు కట్టుకుపోయింది...? శుచిగా వున్నంత కాలం ఎవరైతేనేం.

ఆలోచిస్తూన్న పున్నయ్య పంతులికి దూరంగా నీళ్ళ పొరల మధ్యగా కళ్ళకి అలవాటు పడ్డ వాడే

---

అక్కడ ప్రవేశపెట్టి వదిలివేయవచ్చు.

గ్రహాంతర ప్రదేశ పరిశోధనలకు రాకెట్లు వదలడం, ఈ రాకెట్లు తను ప్రయాణం ప్రారంభించే ముందు షటిల్ సర్వీసు అప్పటికే భూవాతావరణ పరిధి దాటి ఉంటుంది గనుక, చాలా తక్కువ చోదక శక్తిగల ఇంజన్లతో ఈ పరిశోధన యాత్రలను నిర్వహించవచ్చు.

ఈ శకటపు లక్షణాలను వర్ణిస్తూ, నాసా పబ్లిక్ విస్తేటరు జేమ్స్ ఫ్లెచర్ కక్ష్యలో తిరిగే సోవియట్ వ్యోమ నౌకతో అంటి వేసుకోగల (డాకింగు) భౌతిక లక్షణాలు దీనికి ఉన్నాయి అని చెప్పారు.

మానవ వ్యోమ యాత్రలలో సురక్షిత పద్ధతు లను మెరుగుపరచుకోటానికి అంతరిక్షంలో వ్యోమ నౌకల సమాగమ పద్ధతులలో ప్రమాణాలను నిర్ణయించుకోటానికి, ప్రమాద పరిస్థితులలో ఒక దేశపు వ్యోమనౌక మరొక దేశపు నౌకను రక్షించటానికి వనికివచ్చే సహకార కృషిని అభివృద్ధి పరచుకోటానికి ఇటీవల అమెరికా, సోవియట్ రష్యాల చర్చలు జరుపుకొన్నాయి. ఈ విషయంలో ఒప్పందం కుదిరినట్లయితే అంటి కలుపుకొనే పద్ధతులను ప్రమాణీకరించుకోవచ్చు.

★

లయపు ప్రాకారమూ, గుడి గోపురమూ, ప్రాకారాంగణంలో గాలికి విర్రవీగే కొబ్బరి చెట్లూ కనిపించాయి ..

గుడి ఆవరణ కనిపించగానే పున్నయ్య పంతులికి ఆ బయటిగోపురపు చీకటి అరుగుమీద మూలగా రెండు రోజులనుంచీ నక్కి పడుకునివున్న ఆ కుర్రవాడు గుర్తుకొచ్చాడు.

పాపం ఆ కుర్రాడు ఇంకా అలాగే వున్నాడేమో. తనకింకా తెలీదని వాడి పిచ్చిభ్రమ... ఎప్పుడూ ఆ మూల చీకట్లో గోనెసంచీల మడతల్లో నక్కి పడుకునే వుంటాడు... ఏం తింటాడో? ఎప్పుడు తింటాడో?... ఈ వర్షం వాడిపాలిటి శాపంలా దాపురించింది.

వర్షం రొదలో చీకాకుతో ఇంటినుంచి తీసుకొచ్చిన ప్రసాదంకాస్తా ఆ గర్భగుడిలోని శిలావిగ్రహానికి చూపించి ఇల్లు చేరుకోవాలనే తాపత్రయంతో తను వాడివిషయం ఎప్పటికప్పుడు పట్టించుకోవాలనుకుంటూనే మరచిపోతున్నాడు. తప్పకుండా ఈరోజు వాడిసంగతి పట్టించుకోవాలి.. ఎవరూ చూడకుండానైనా వాడికింత......

గోపురంమధ్య గొడుగులతో వగం తడుస్తూ నిలబడి ఎదురుచూస్తూన్నారు మునసబుగారూ, అతనితోబాటువున్న ఆ నలుగురు గ్రామపెద్దలూ.

"క్షమించాలి..." అంటూ నసుగుతూ ఏదో చెప్పబోయిన పంతుల్ని మధ్యలోనే ఆపుతూ, భృకుటిముడితో అందుకున్నాడు మునసబుగారు.

"అయ్యగోరూ...అది సరేగానీ ... సరేలెండి ముందు దైవకార్యాన్ని జరిపించండి. ఆ దేముణ్ణి చూడాలి ముందు" అంటూ ముందుకు నడిచాడు ఆయనా, ఆయనతోబాటు వాళ్ళు.

అతనలా తన మాటల్ని త్రుంపటంలోని అంతరార్థం అంతు చిక్కలేదు పున్నయ్య పంతులికి. మెల్లొంచి తాళంతీసి గర్భగుడి తలుపుల తోశాడు. గణగణమనే రవళితో తలుపులు తెరచుకున్నాయి.

అంత దూరంలో చిన్న ప్రమిదలోని వత్తి ఆ అచలాత్మని హృదయజ్యోతిలా వెలుగుతోంది. ఆ వన్నని వెలుగులో కనిపిస్తున్నాడు దేముడు.

పున్నయ్య పంతులు వత్తిని ముందుకు తోసి జ్యోతిని పెద్దది చేశాడు.

గ్రామ పెద్దలు నడుములు కట్టి, వినమ్రులయి నిలబడ్డారు అరమోడ్చిన కన్నులతో.

అలవాటు బడ్డ పూజారి దైవకార్యాన్ని జరిపించి ప్రసాదాలని అందించాడు.

గ్రామ పెద్దలు చేతులు జోడించి, దేమునికి గుర్తుచేసి - రాబోయే ఎన్నికలని - బయటకి కదిలారు.

"ఏమిటో ఈ ముసురు ... మూణ్ణాళ్ళబట్టీ ప్రాణాల్ని తోడేస్తోంది" - ఓ మోతుబరి ప్రవచించాడు.

"కలికాలం...మరి ప్రళయం ముంచుకొస్తుందేమో" అప్పుడే మానవ లోకం నశనిపోతే ఎలా మరో నూరు కాలాలపాటు కంట్రాక్టులన్నీ తనే తీసుకోవద్దా అన్నట్టు మాట్లాడాడు మరో పెద్ద.

"శాకపోతే ఏమిటయ్యా ... అయ్యా పంతులుగారూ నాకు తెలీక అడుగుతాను ... ఆ మొగదిల్లో ఎవడండీ వాడు ... కన్నమాలా మాదిగా ఇలా గుళ్ళని, గోపురాలనీ అపవిత్రం చేస్తోంటే, పిడుగుల్లా కురుస్తాయ్, నిప్పులూ కురుస్తాయ్..." మునసబు మాటలు.

పున్నయ్య పంతులు గతుక్కుమన్నాడు. అతని గుండెల్లో బండరాళ్ళు కురవసాగాయి.

"అలాగండీ...ఆ సంగతి నేనెరుగనండి."

అప్రయత్నంగా ఆడిన అసత్యం పీకల్ని తెగకోయదుకదా?

"నేనప్పుడే అనుకున్నాను. మీకు తెలిసే వాణ్ణి అలా వుండనిచ్చారని నేనడంలేదు. తక్షణమే అక్కణ్ణుంచి వాణ్ణి కదపండి. చూద్దాం, ఈ ప్రళయం ఆగుతుందో, ఆగదో."

పంతులికి ఆవేదన పెల్లుబికింది. చేజేతులా ఆ పాతకాన్ని చేయడానికి మనసొప్పిందికాదు. ఏం చేయాలో తోచక తటపటాయించసాగాడు.

ఇంతలో మరెవ్వరో మరోమాట అన్నారు. తలా ఒకటన్నారు. వాళ్ళందరూ చెప్పడమూ ఒక్కటే అర్థం పర్థంలేని బాపతులతో దేవాలయాలు కలుషితాలయితే ప్రపంచంలో ప్రళయం గాక మరేం వస్తుందని?

పోనీ వాణ్ని వాళ్లే కదపలేరా? లౌక్యులు. వాళ్ళలా చేయరు. తనచేత చేయిస్తారు.

"...మేం చెబితే వినే వెధవ ఎవడండీ?... మీ నోటిగుండా రానివ్వండి దేముడు చెప్పినట్లు"

పంతులికి వేరే గత్యంతరం లేక పోయింది. వాడి దగ్గరగా వెళ్ళి గట్టిగా గదమాయించాడు.

"లేవరా వెధవా లేయ్...ఇదేం ఊరిగుడి అనుకున్నావా... నీ యబ్బ యిల్లనుకున్నావా...లేయ్"

వాడు పదహారేళ్ళ కుర్రాడు. మాదిగవాడు తప్ప తడిసి బరువెక్కిన తోళ్ళమూటని మోయలేక మోస్తూ నీరసంగా లేచాడు. పీక్కుపోయిన కళ్ళతో, వర్షం మూలాన గొంతుగాని కడుపుగాని తడ్లని రుచిచూడని రోగంతో లేచాడు.

పంతులు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

వర్షంలోకి తలతడిపి కాళ్ళు తడబడుతూ నడిచిపోయాడు వాడు.

పెద్ద మనుష్యులు "మాకారాః" అన్నట్టు ధీమాగా చూసుకున్నారు ఒకరి నొకరు.

"మరి శెలవ్" అన్నారు పంతులు. అతని ధ్యాసంతా ఆ కుర్రవాడి మీదేవుంది.


కానీ మునసబుగారి ధ్యాసంతా దేముని మీదనే. పూజారితో దేముని క్షేమ సమాచారాలని కనుక్కోసాగాడు...రాబోయే ఉత్సవాలని గురించి విపులంగా మాట్లాడాడు...పెద్ద ఎత్తున చేయాలన్నాడు.

పంతులు కన్ను అప్పగించి నిలబడి పోయాడు.

కొనేపటికి అవతల పుట్టిములిగే రాచకార్యాలు చటుక్కున గుర్తుకి రాగా గిరుక్కున గర్భ గుడికేసి తిరిగి నమస్కరించి, పూజారి దగ్గర శెలవు తీసుకుని గొడుగులతో గబగబా నడిచి వెళ్ళిపోయారు పెద్దలు.

పున్నయ్య పంతులు బోసిపోయిన గోపురపు తిన్నె కేసి ఓసారి చూసి, తాటాకు గూడులో తల దూర్చి తిన్నగా ఇంటిముఖం పట్టాడు.

అంటరాని వాడు ఆలయం వదిలి అర్ధగంట



దీర్ఘరోగులకు
ఉత్తమ వైద్యము
హస్త ప్రయోగం, అవయవము చిన్నదగుట, అవసరకాల మందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, ఉబ్బసము, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, కడుపునొప్పి, చెవుడు ...
పోస్టుద్వారా చికిత్స చేయబడును.
డా॥ పి. కుమారస్వామిదేవర,
టి. బి రోడ్. తెనాలి. ఫోన్ నెం. 551.
బ్రాంచి : 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.


* నమ్మకమునకు
* నూతన డిజైనులకు
* ఈనాటి అందమునకు
* సరసమైన ధరలకు
* గ్యారంటీగల వస్త్రములకు
ఎల్లప్పుడు గుర్తుంచుకొనండి
అశోక్ స్టోర్సు
బీసెంటు రోడ్డు
విజయవాడ - 2

పై బడినా ఆకాశం ఆగ్రహం మాత్రం అలాగే తగ్గలేదు.

ఆ పెద్ద మనిషి మాటలకి నవ్వుకున్నాడు పున్నయ్య పంతులు. తన మనస్సునీ, తన భావాలనీ దృఢంగా ధృవ పరిచే ధైర్యం తనకు లేనందుకీ, అందుకు దోహదమివ్వని తన జీవన పరిస్థితులని తలచుకుని, తన చేతగాని తనానికి నవ్వుకున్నాడు.

నిజం తనేమీ చేయలేడు. తనేం జేసినా తన తనవారి కడుపులకి కొరత కలుగవచ్చు. కడుపు ముందు సత్యం అసత్యమైపోతోంది. అసత్యం సత్యమై చెల్లిపోతోంది.

ఊళ్ళో జరిగేపన్నింటికి వంత పలుకుతూ ఆ పెద్దల మనస్సులని అంటి పెట్టుకుని జీవనయాత్ర సాగించాల్సిన పరిస్థితి తనది ..

వర్షం రొద మరింత జోరైంది.

ఇల్లుచేరి తలుపుతట్టాడు పున్నయ్య. పై కండువాతో ముఖం మీది నీటి బిందువుల్ని తుడుచుకుంటూ తాటాకు గూడిని అరుగు మీద ఉంచబోతూ చటుక్కున ఆగాడు ..సరిగ్గా అదే క్షణాన తలఎత్తి చూశాడు గోనె సంచుల పొరల్లోంచి ఆ కుర్రవాడు,

అవును వాడే.

పంతులు అరుగు ఎక్కాడు.

వాడు భయంతో కదలబోయి, కదలలేకపోయాడు. ఆ మరుక్షణమే వాడి కళ్ళుకూడా గట్టిగా మూసుకు పోయాయి.

పంతులు వాణ్ణి తాకబోయి తృళ్ళిపడ్డాడు... వీధిలోకి చూశాడు... జలపాతంలాంటి వర్షంలో మనిషన్నవాడు కనబడడు... వెనక్కి చూశాడు .. తలుపుతెరచిన తనభార్య భర్తవేపుచూస్తూ నిలబడిపోయివుంది.

ఆమెకేసి చూస్తూ - "కాస్త సాయం పట్టవే... చూడు ఎలా వణికిపోతోందో పిడివక్క" అన్నాడతను.

ఆమె మాట్లాడకుండా భర్తకి సాయంచేసింది...

రాత్రి సగం అయ్యుంటుంది.

పున్నయ్య పంతులు వాడి తలదగ్గిర కూర్చుని, వాడిమెడ పైకెత్తి కొంచెం కొంచెమే జావపోస్తున్నాడు వాడిగొంతులోకి.

మెల్లగా కళ్ళుతెరిచాడు వాడు.

ఆయన స్పర్శకి వాడు కుచించుకుపోతున్నాడు.

"నేను... నేను... మాదిగోణ్ణి బాబూ. చేసినపాపాన్ని చెప్పుకున్నట్టు చెప్పుకున్నాడు వాడు.

పున్నయ్య పంతులేమీ పలుకలేదు. భార్యకాచిన జావని తన ఏకైక కుమారుడు అందిస్తోంటే, తను వాడిచేత పూర్తిగా తాగించి వసారాలోకి వచ్చాడు వీధి వాకిలి దాటా చూస్తూ.

అతని గుండెల్లో గతమూ, భవిష్యత్తూ పోరు సలుపుతున్నాయి.

ప్రొద్దు పొడిచింతర్వాత తనేం చేయాలి? వాణ్ణి ఏం చేయాలి?

తను పున్నపూరు ఎలాంటిదో అతనికి తెలుసు.

ఆలోచనల్తో వేడెక్కిపోయిన పున్నయ్యపంతులు బుర్రలో గిర్రున తిరిగిందో సంఘటన

ఎంతోకాలం కాలేదు అది జరిగి

ఓనాడు హరిజనవాడలో ఉండే రోజయ్య ఊరి మధ్య ఓ పెంకుటిల్లు కొనుక్కున్నాడు.

ఊరు ఊరే హుంకరించింది ..

రోజయ్య భయపడలేదు. తరతరాలుగా కాపురమున్న తన హరిజనవాడ వదిలి సకుటుంబంగా క్రొత్త యింటికి మారాలనుకున్నాడు.

బెదిరింపులు బట్వాడా చేశారు పై కులస్థులు.

"ఇది - ఇరవయ్యో శతాబ్దం అనుకున్నాడు, ప్రభుత్వపు స్కాలర్ షిప్పులతో చదువుకున్న రోజయ్య అనుకోవడమేటి పైకి అనేశాడుకూడా...

పాపం అతను కాలమానం రీత్యా ఇరవయ్యో శతాబ్దమే అని అనుకున్నాడేగాని, మతమదాల కొలమానంలో ఎన్ని యుగాల వెనకో తెలుసుకోలేకపోయాడు. ఈ అసహ్యమైన విధాన్ని ఎదక్కమకాం మార్చాడు రోజయ్య...

ప్రపంచం కళ్ళెదుట పుట్టిపెరిగిన మహాత్ముల దేశం ఇది అని అనుకొని క్రొత్త యిలు మారిన రోజయ్యని ఆ సాయంత్రమే ఊరి పొలిమేరల్లో, పొలాలలో - రెండో కంటికి తెలీకుండా ఎవరో పీచాముల కాళ్ళ నిరగ్గొ ఎదేసిపోయారు...

కష్టించి కూడబెట్టిన ధనంతో కొన్న యింటిని ఊరికి దత్తం చేసిన ఆ కుటుంబం ఇప్పుడు ఎక్కడుందో ఏ ఈశ్వరుడికి ఎరుక?...

పోనీ అంతటితో ఊరుకుందా ఊరు?... హరిజనుడుండిన యిల్లు అపవిత్రంకాదూ? మరి దాన్ని పవిత్రం చేయొద్దూ?...

కలిసికట్టుగా పవిత్రుని పరంచేసి బూడిద చేశారు.

పున్నయ్య పంతులకి మేను గగుర్పొడిచింది ఆ మంటలు కన్నుల ముందు కదలాడి గుర్తుకు రాగా.

మంటలతోబాటె మళ్ళీ గుర్తుకొచ్చింది మరో దుర్ఘటన...

ఆనాడు - నాగేశ్వరుడు మంటల్లో దగ్ధమైన క్షణంనుంచీ పున్నయ్యకి ఏ చిన్న మంట చూసినా వాడే గుర్తుకి వస్తాడు. ఆఖరుకి ఆయన దేమునికి చూపే కర్పూర నివాళిలోకూడా...

నాగేశ్వరుడు నాయుడుగారి పాలేరు. నల్లటి నలుపే అయినా, ఆ కృష్ణునిలాగే, ముగ్ధమోహన రూపం వాడిది. అదే వాడి శత్రువయింది.

నాయుడుగారి చిన్నది పీల...ముగ్ధ.

మెల్లగా నాగేశ్వరుడితో మాట కలిపింది. యాదృచ్ఛికంగా కలిపిన మాటని క్రమేపి మాటల దొంతర్లగా అల్లింది - వలగా

అమాయకుడు నాగేశ్వరుడు చెవుల్ని మాత్రం అప్పగించేవాడు. ఒకరిద్దరు వాణ్ణి హెచ్చరించారుకూడా. కాని ఆ హెచ్చరికలోని అపాయాన్ని వాడి అమాయకత ఆనమాలు పట్టలేదు.

ఓ రోజు సంజవేళ - మాటలతోబాటు మనసు విప్పింది పీల. మాటలు మాని చేతలతో మంత్రించ సాగింది ఆమె ఆమె యిప్పుడు వాణ్ణి సంజ వేళల్నె కలుస్తుంది. అప్పటికి బెంబేలెత్తిపోయాడు నాగేశ్వరుడు. కానీ —

ఆ రోజు - గొడ్లపాకలో

నాగేశ్వరునికి అడ్డంగా నిలచింది పీల.

"నాగులూ - ఇలా చూడు ... ఈ సర్వస్వం నీదె..." అంటూ గుసగుసలాడుతూ అతని చేతుల్లోకి వాలిపోతుంటే, నాయుడిగారి పెద్ద కాపు నిప్పులు కక్కే కళ్ళతో చూచి పెద్దపులిలా ముందుకి ఉరికాడు.

అంతే మరుక్షణం నాగేశ్వరుడు తలదిమ్మ తిరిగి నేలకూలాడు.

పీల లేడిలా బెదరిపోయి పారిపోయింది. మేడలోని లోపారల్లోకి ...

ఊరు ఊరంతా గుప్పుమంది నాగేశ్వరుడి సాహసం విని ...

ఊరు ఊరంతా శపిస్తూండగా వాణ్ణి పెడరెక్కలు విరిచి కట్టాడు. ఓ కోయ్య స్తంభానికి ...

ఊరు ఊరంతా చూస్తూండగా వానికి.. నిప్పు పెట్టారు.

చుట్టూమూగిన వారి హాహాకారాల మధ్య వాడు అగ్ని హోత్రుడికి సమిధలా ఆహుతి అయ్యాడు.

ఈ జ్ఞాపకాలతో పున్నయ్య మనస్సు వికలమయింది.

ఉండి ఉండి మెరిసేమెరుపుల వెలుగుల్లో నీటి బిందువులు వజ్రాల్లా రాలుతున్నాయి.

పున్నయ్యపంతులు అరుగుమీద గోడగి జారగిలపడి కూర్చుండిపోయాడు.

వీలున్నప్పుడల్లా తను పురాణాల శాస్త్రాల, ఇతిహాసాల వెనుకవున్న ఈ పంచముల గూఢార్థాలని విశదీకరించ ప్రయత్నించకపోలేదు

కానీ ఈనాటి ఈ సాంఘిక, ఆర్థిక రాజకీయ వ్యవస్థల ముందున్న వారికి, సాంప్రదాయపు పాచిబట్టిన జారుడు మెట్లపై మున్నవారికి, కట్టుబాట్ల కట్లతో బంధితులయిన వారికి, భయస్థులకీ, మనో దౌర్బల్యులకి, మూఢత్వపు నల్లమందు తిన్నవారికీ గూఢసత్యాలు ఎలా అవగతం అవుతాయి

మరీ నొక్కిచెబితే నాస్తికుడంటారు... వెలివేస్తారు... బలి పెడతారు ..

ఇదీ యీనాటి పరిస్థితి యిక్కడ.

ఇది ఇంత చిన్నపల్లె... ఇక్కడ ఇంతకుళ్ళు.

భారతమాతకి పల్లెటూళ్ళు వెన్నుపూసల్లాంటి పంట... వెన్నుపూసలే యిలా కుళ్ళు బట్టిపోతూంటె దేశం పురోగమనం మాట ఏమిటి?

తటాలున లేచాడు పున్నయ్య పంతులు. అతనికి తన కర్తవ్యం ఏమిటోక్షణంలో మెరుపులాతోచింది.

కొడుకుని పిలిచి సంప్రదించాడు భార్యతో చెప్పాడు.

కుటుంబ సమేతంగా పున్నయ్య కట్టుబట్టలతో మాదిగ కుర్రవాణ్ణి భుజాన వేసుకుని, కాలి నడకని, ఆ రాత్రికి రాత్రే ఊరువదలి నిష్క్రమించాడు.

* * *

ముంచుకొస్తుందనుకున్న ప్రళయం ఆగిపోయి చాలా సేపయింది.

సూర్యుడు వెచ్చగా పైకి లేచాడు.

పున్నయ్య పంతులు సవారీ ఊరంతా పాక్కిపోయింది.

మాటా మాటా కలుపుకుని ప్రతినోటా అసహ్యంగా వార్తలను సృష్టించుకుంది.

ఊరికి కళంకాన్ని ఆపాదించిన ఆ యింటిని అలవాటు ప్రకారం బుగ్గి చేశారు అందరూ కలిసి,

మహా యజ్ఞపు హోమగుండంలా ప్రజ్వరిల్లి కాలే పున్నయ్య పంతుల యింటిని కనులారా కాంచడానికి ఆకాశంలోకి వేగంగా ఎక్కబాకాడు కర్మ సాక్షి.

★